

మెయిన్‌లో...

ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 18 మార్చి, 2024 | పేజీలు : 03

# కోనరావుపేట మండల కేంద్రంలో కానరాని అభివృద్ధి





**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మారుమూల మండలమైన కోనరావుపేట మండలం అధికారులు పాలకుల చిన్న చూపుతో సమస్యల వలయంతో మండలానికి పనులపై వచ్చి వెళ్లే ప్రజలకు స్వాగతం పలుకుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి కావాల్సి వస్తున్న అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. ఇదే మండలం నుండి గతంలో ఎమ్మెల్యే, ప్రస్తుతం జెడ్పి చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో దృష్టిసారించలేదని ప్రజలు చర్చిస్తున్నారు. మండల కేంద్రంలో ముఖ్యంగా మహిళా స్వశక్తి భవనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తుర్భాగాంధీ బాలికల విద్యాలయం,గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిత్యం వందల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కానీ ఇన్నేళ్లు గడుస్తున్నా వారు పాఠశాలకు వెళ్లడానికి సరైన దారి లేకపోవడం వర్షాకాలం వస్తే రోడ్డు పై నీళ్లతో గుంతలు నిండి ఉన్న దారిలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజి ముందు విద్యార్థులకు బస్టాండ్ కూడా నిర్మించక విద్యార్థులు రోడ్డుపై ఎండలో నిలుచుండి బస్సును ఎక్కాల్సి వస్తుంది. విద్యార్థులకు ఓట్లు ఉండవని ఇన్నేళ్లు గడుస్తున్న సరైన దారిని నిర్మించలేదని వారిని ప్రభుత్వం గత పాలకులు పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన మండలాలతో పోటీ పడలేని పరిస్థితి ఉంది. రోడ్డు వెడల్పు లేక కోనరావుపేట నుండి ఎగ్లాస్పూర్ వాహనాలు బస్సు వెళ్లడానికి దారులన్నీ గుంతలుగా మారి దోమలు చేరి దర్శనమిస్తున్నాయి. ఇంతవరకు ప్రధాన రహదారులపై రోడ్ల వెడల్పు సెంట్రల్‌లైటింగ్ కూడా ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ఇంతవరకు ప్రహారీ కూడా లేదు. ముందుభాగంలో సిసి నిర్మాణం లేక మట్టితో దర్శనమిస్తున్నాయి. గుట్టపై నిర్మించిన ధాన్యం నిల్వ చేసే గోదాంకు వాహనాలు, లారీలు వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో రైతులు మార్కెట్ ఏర్పాటు చేసినప్పుడు ధాన్యం తరలించడానికి ఇబ్బందిగా మారిందని అంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రక్కనే నిర్మించిన ఆడిటోరియం ఇంతవరకు పూర్తి కాకుండానే అసంపూర్తిగా మిగిలిపోయింది. ఒర్రె పక్కన నిర్మించడంతో వర్షాకాలం ఎక్కువగా నీటి ప్రవాహం రావడంతో పునాదుల వరకు మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. అయినా కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం, ఆడిటోరియం ముందు భాగంలో 34లక్షలతో గత ప్రభుత్వ హై లెవల్ బ్రిడ్జి నిర్మించింది. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇంతవరకు సిసి వర్క్ చేయకపోవడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆడిటోరియం వెనుక భాగంలో మసీదు వద్ద ఓర్రెపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉండగా, గత ప్రభుత్వం నిధులు మంజూరు అయ్యాయని చెబుతున్న ఇంత వరకు మాత్రం పనులు మొదలు పెట్టలేదు. గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోక సమస్యల వలయంలో ఉన్న మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్డును నిర్మించాలని అంతే కాకుండా మండల కేంద్రంలో ఉన్న అన్ని రహదారులను బాగుచేయించి సిసిలునిర్మించాలని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ పనుల మీద సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించే దిశగా కార్యాచరణ రుపొందించాలని మండలాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మండలాన్ని అభివృద్ధి చేయాలి**

గత ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యంతో మండలం 20ఏళ్ల వెనుకబాటుకు గురై అభివృద్ధి చెందడం లేదు. మండల కేంద్రంలో రోడ్లు, డ్రైనేజిలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం లో డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని ఆశీస్తున్నాము.

**బోయిని లింబాద్రి**
**కోనరావుపేట**

## ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి


మెయిన్‌లో...

## ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి


మెయిన్‌లో...

# లెక్కలు తవ్వి తీస్తున్న ఐటి

'ప్రతిమ'లో దొరికిన నగదుపై ఆరా..

ఇంకా కొలిక్కి రాని వైనం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్‌లోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో పట్టుబడ్డ రూ.6.67 కోట్ల నగదును పోలీసులు ఐటి అధికారులకు అప్పగించిన విషయం తెలిసిందే.. కాగా ఐటి అధికారులు శనివారం నుంచే విచారణ కొనసాగిస్తున్నారు. ప్రతిమ మల్టీప్లెక్స్ మేనేజర్, సిబ్బందితో విచారణ ప్రారంభించినా ఇంకా కొలిక్కి రాలేదని తెలుస్తోంది. ఆ నగదుపై లెక్కలన్నీ తవ్వి తీస్తున్నారు. రూ.6.67 కోట్ల నగదు ఎక్కడి నుంచి వచ్చింది? వైట్ మనీ? బ్లాక్ మనీ? బిజినెస్ వ్యవహారాలు? వంటి విషయాలపై ఆరా తీస్తున్నారు. అట్టపెట్టెల్లో ఎందుకు పెట్టారు? అనే కోణంలోనూ విచారిస్తున్నారు. రోజువారీ లావాదేవీలైతే బ్యాంకులో ఎందుకు వేసుకోలేదు? అని ప్రశ్న లేవనెత్తుతోంది. ప్రభుత్వానికి లెక్కలు చెప్పకుండా ఎందుకు దాటవేస్తున్నారు? పార్టీ ఫండ్ అయితే ఇంకా ఎంత మందికి ఇచ్చారు? ఎక్కడ దాచిపెట్టారు? అనే కోణంలోనూ అటు పోలీసులు, ఇటు ఐటి అధికారులు అన్వేషిస్తున్నారు. హోటల్ యాజమాన్యానికి సంబంధించిన సొమ్ము అయితే ఆ నగదు బ్లాక్ మనీ? వైట్ మనీ అని నిర్ధారించుకునే అవకాశం ఉంది. అయినప్పటికీ దాటవేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నారు. ప్రతిమ మల్టీప్లెక్స్ సంబంధించిన అన్నీ అకౌంట్లను, ఆర్థిక లావాదేవీలను, చెల్లిస్తున్న పన్నులను ఐటి అధికారులు పరిశీలిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇంటలిజెన్స్ విభాగం స్పెషల్ ఆపరేషన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి చాకచక్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని ఎల్వి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల బిజెపి అధ్యక్షులు యాతాలం చిన్నా రెడ్డి,సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమంతప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాదించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్, భూమన్న, యాదవ్, మాధవ్, వెంకట్ (భాజపా సోషల్ మీడియా కన్వీనర్) డి.అశోక్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన



**ప్రజాపక్షం/కడెం :** జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కడెం మండల కేంద్రంలోని వారసంతతో పాటు స్థానిక బస్టాండ్ ప్రాంతంలో అదిలాబాద్ డిఎంహెచ్వో ఆదేశాల మేరకు సటరాజ్ కల్చరల్ మీడియా వారి కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు వివరించి పాటల ద్వార అవగాహన కల్పించారు.ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పక కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్ డబ్ల్యూ లత బృందం నాయకులు, సభ్యులు కత్లే శ్రీధర్,ఆనంద్,వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న డిఇఒ



**ప్రజాపక్షం/బాసర :** నిర్మల్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర లోని సరస్వతి అమ్మవారిని ఆదివారం ఉన్నత విద్యాశాఖ అధికారి(డిఈఓ) రవీందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యే సందర్భంలో ప్రతి సంవత్సరం అమ్మవారిని దర్శించుకుంటానని, గత సంవత్సరం కూడా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నానని విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశించారు. గత సంవత్సరం రాష్ట్రంలో నిర్మల్ జిల్లా పదో తరగతి పరీక్షలు టాప్ వన్గా నిలిచిందని ఈ సంవత్సరం కూడా పదవ తరగత పరీక్షల్లో బాసర నుండి సుమారు ముగ్గురు విద్యార్థులకు త్రిబుల్ ఐటీలో సీటు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం బాసర జడ్పిఎస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి సూచనలు అందించారు. డి.ఈ.ఓ రవీందర్ తో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య,ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్,నరేందర్,శ్రీరాములు,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జారికొట్ బాబురావు,బలగం మనోజ్ విక్రమ్ ఉన్నారు.

## పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

### మున్సిపల్ చైర్మన్ షహీన్ సుల్తానా



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్ నగర పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని, అందులో భాగంగానే నిత్యం రెండు వార్డుల చొప్పున పట్టణంలోని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రణాళిక బద్దంగా పనులు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షహీన్ సుల్తానా (దస్తగిరి భాయ్), వైస్ చైర్మన్ స్వామి శెట్టి రాజేందర్లు అన్నారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్ ఏరియాలో గల పలు కాలనీల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పర్యవేక్షించి కాలనీ వాసులతో మాట్లాడి పారిశుధ్యం, మంచి నీటి లీకేజీల సమస్యలను తెలుసుకుంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలిస్తూ మరమత్తులు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు చెత్తను తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త వాహనాల్లో వేయాలని, పట్టణ ప్రగతికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వార్డ్ కౌన్సిలర్ జయచందర్ మంచినీటి పైప్ లైన్ లీకేజీలతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకురాగా తక్షణమే వాటర్ సెక్షన్ సిబ్బందికి మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తాటి జైచందర్, పిర్సింగుల జయచందర్, నాయకులు షేక్ మహబూబ్, వనమాల రాము, వసీం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన



**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలంలోని నాగేపల్లి ప్రధాన చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు గద్దల శంకర్, కొవ్వూరి బాణేష్ లు తెలిపారు. ఆదివారం నాగేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2001లోనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దివంగత అంబేద్కర్ సంఘం నాయకులు బోగే రాజారామ్ ఆధ్వర్యంలో భూమి పూజ జరిపినట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు అనంతరం మార్కింగ్ ఇస్తామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారని, 20 ఏళ్ల తర్వాత విగ్రహ ఏర్పాటుకు మోక్షం లభించునున్నట్లు వారు పేర్కొన్నారు.అన్ని పార్టీల నాయకులు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని, ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తవగానే విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వారి వెంట నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ దళిత సంఘం నాయకులు బడికల శ్రీనివాస్, రేణికుంట్ల కొమురయ్య, కాదాసి రమేష్, బూడిద సమ్మయ్య, రామిండ్ల దుర్గయ్య కన్నూరి కైలాస్, మాతంగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కాంతయ్యకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్, మంచిర్యాల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నలుమాసు కాంతయ్య ఆదివారం సుల్తానాబాద్ లో జరిగిన ఒక వివాహ వేడుకల్లో పాల్గొనగా స్థానిక ఆర్యవైశ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ పల్ల మురళీధర్ , శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, మాజీ లోక్ అదాలత్ సభ్యులు పల్లకిషన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్ల సుధాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సామాజిక సేవకులు నగునూరి ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం నాయకులు అల్లెంకి నందన్న , అల్లంకి ప్రభాకర్, అల్లంకి అరుణ్, పట్టణ యూత్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శివనత్రి ప్రసాద్, మండల యూత్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అల్లంకి హరీష్ పలువురు ఉన్నారు.

## బిసి బిడ్డకు కార్పొరేషన్ పదవి దక్కకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి



**ప్రజాపక్షం/ నిర్మల్ రూరల్ :** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఎందరో పార్టీని వీడి ఇతర పార్టీలో చేరి పదవులు చేపట్టిన కూడా ఏంబడి రాజేశ్వర్ ఏ పార్టీలో చేరకుండా,కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని ముందుకు నడిచే పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తిగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ఉన్న సాదాసీదా వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నేతగా 34 సంవత్సరాలుగా ముందుకు సాగుతున్న బీసీ బిడ్డ ఎంబడి.రాజేశ్వర్ కు ప్రభుత్వం ప్రకటించిన 37 కార్పొరేషన్ పదవుల్లో కార్పొరేషన్ పదవి దక్కకపోవడంతో ఉమ్మడి జిల్లా బీసీ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగులుతోంది ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘము నాయకుడిగా,యువజన కాంగ్రెస్ నాయకుడిగా,నిర్మల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సేవాదళ్ చైర్మన్ గా,సేవాదళ్ ఉత్తర తెలంగాణా ఇంచార్జిగా,సేవాదళ్ అడిషనల్ చీఫ్ గా, ప్రస్తుతం తెలంగాణా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ గా కోనసాగుతున్న ఆయన 2009,2014,2018,2024 లో నిర్మల్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి శాసనసభ కాంగ్రెస్ పార్టీ(సేవాదళ్) కోటలో టికెట్ ఇవ్వాలని అభ్యర్థన పెట్టుకుంటే టికెట్ రాకపోవడంతో పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్న వ్యక్తి 34 సంవత్సరాల కష్టానికి ఈ సారైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో ఒక పదవి ఇస్తుందని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆయన అభిమానులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 37 కార్పొరేషన్ బీసీ నేతకు పదవి దక్కపోవడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన సల్ల రాజు చిన్నతనంలోనే ఇటీవల గుండెపోటుతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబం తమ పెద్ద దిక్కును కోల్పోవడం తో అతని చిన్ననాటి మిత్రులందరు కలసి రూ.25,500 రాజు భార్య జ్యోతి కి అందజేసి రాజు కూతురు పేరు మీదుగా బ్యాంక్ లో ఫిక్స్ డిపాజిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నరేష్,అజీమ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి నిలిపివేత

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపి చేస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/దండేపల్లి :** సోమవారం నుండి జరిగే పది పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు బి. శంకరగౌడ్, సి. వెంకటేశ్వర రావు, డిపార్ట్మెంట్ అధికారులు అజయ్ కుమార్, దుర్గం మహేశ్వరులు తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో 174 మంది, లింగపూర్ మోడల్ స్కూల్ లో 200 మంది విద్యార్థులు మొత్తంగా 374 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వారు తెలిపారు.

## నేటి నుంచి పరీక్షలు...

**ప్రజాపక్షం/జైనూర్ :** జైనూర్ మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖ అధికారి కుద్మేత సుధాకర్ తెలిపారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 208 మంది, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని కేంద్రంలో 220 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, మండలంలో మొత్తం 428 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వారి కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులు ముఖ్యంగా ఒత్తిడికి లోనవద్దని, పరీక్ష కేంద్రాలకు 30 నిమిషాలు ముందుగా చేరుకోవాలని, ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ విషయంలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

## ఆటో దొంగల పట్టివేత



**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** మంచిర్యాల పట్టణంలో ఇద్దరు ఆటో దొంగలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మంచిర్యాల పట్టణ సిఐ బన్సీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సున్నం బట్టివాడలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమాల శ్రీధర్ , వెంగళ శ్యాం కుమార్ దొంగిలించిన ఆటోలను తీసుకొని వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2ఆటో లను సీజ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

## ఎస్సి కమిషన్ సభ్యుడికి సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన వడ్డేపల్లి రామచందర్ ను మహనీయుల ఆశయ సాధన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం మర్యాద పూర్వకంగా కలిశారు.వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.పెద్దపల్లి జిల్లా రామగుండం మండలానికి చెందిన వడ్డేపల్లి రామచందర్ కు ఉన్నతమైన పదవి లబిండచం అభినందనీయమన్నారు.వడ్డెపల్లిని కలిసి అభినందనలు తెలిపిన వారిలో మాల మహానాడు జిల్లా నాయకులు గాదం శంకరయ్య,పట్టణ అధ్యక్షులు ఖండే కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాలలో భాగంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో పురవీధుల గుండా తరలివెళ్తుండగా పెద్దలు, పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకుని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమాండ్ల గంగయ్య గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/పెగడపల్లి : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుల పదవీ కాలం ముగుస్తున్నందున, సోమవారం ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గం ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించబడునని తెలిపారు. కావున దేవస్థానంలో శాశ్వత సభ్యత్వం ఉన్న సభ్యులు సకాలంలో హాజరు కాగలరని ఆలయ కమిటీ కోరారు.

## ఆదివరహా స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

ప్రజాపక్షం /రామగిరి : కమాన్పూర్ మండల కేంద్రంలోని ఆదివరహా స్వామి దేవాలయంలో ఆదివారం మాజీ మంత్రిబిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధికంగా బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందాలని అలాగే పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో తనను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వామివారిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆయన వెంట జడ్పీ చైర్మన్ పుట్ట మధు నాయకులు ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, నీలం సరిత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ ,మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్ ,ఎంపీటీసీలు కొలేటి చంద్రశేఖర్ ,గుడిసెల ఉమ సంపత్, గడపక్షణ్మూర్తి ,కొట్టే భూమయ్య, రాచకొండ రవి, పొన్నం రాజేశ్వరి తదితరులు ఉన్నారు.



## కాంక్రిట్, సిమెంట్‌తో రోడ్డు ప్రక్కల నిర్మాణం



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మట్టిని తవ్వి డివైడర్ మధ్యలో వేసి సిమెంట్, కాంక్రీట్ కలిపి వ్యాపార సముదాయల వద్ద యాజమానులు సీసీ వేసుకుంటున్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా కొంతమందికి ఇసుకకు అధికారులు పర్మిషన్ ఇస్తూ నిభంధనలు భేకాతరు చేస్తున్నారు. దీని పట్ల రోడ్డు ఎఫెక్ట్ ఏరియాగా మారింది. దీనితో కొంత మంది ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అవాక్కవుతున్నారు. ఇలా చేయడం పట్ల మరికొంత మంది భూమి సొంత్రత లేక వర్షం పడితే నీళ్ళు మట్టిలో ఇంకిపోవాలి కాని మట్టిని తీసివేసి కాంక్రీట్‌తో నిర్మాణం పట్ల నిభందనలు తుంగలో తొక్కినట్లే అవుతుందని అధికారులు తెలిపినప్పటికి అదేతంతుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వ్యవహారమే మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద నెలకొంటుంది. వ్యాపార కార్యకలాపాలు చేసుకోవమే కాకుండా ముందు తోపుడు బండ్లు పెట్టించి ఆ స్థలాన్ని కిరాయిలకు ఇస్తున్నారు. కామారెడ్డిసిరిసిల్లా ప్రధాన రహదారికి ఆనుకుని పెడుతున్నారు. వర్షకాలం కాని అకాల వర్షం పడితే సీసీకి అడ్డుపడి మట్టిరోడ్డుపై మురుగునీరు నిలిచి నాలలకు వెళ్ళకుండా అవుతుంది. మరికొంత మంది వర్షం వచ్చిందంటే చాలు టీస్టాల్ హోటళ్ళు ప్లాస్టిక్ కప్పులు రోడ్డుపై నిర్లక్ష్యంగా పడవేయడం పట్ల పారిశుధ్యత లోపిస్తుంది. పాదచారులు నడిచే వద్ద నిర్మాణం రహదారికి పక్కల నిర్మించడంతో మట్టి రోడ్డు ఉన్న వాణిజ్య కార్యకలాపాలకు అడ్డుగా మారుతోంది. చెత్త చెదారం అక్కడే నిలిచిపోతుంది. దీనిపై ఎల్లారెడ్డిపేట కార్యదర్శి దేవరాజుకు చరవాణిలో తెలపగా ఆదివారం ఆన్ డ్యూటిలో లేనని బదులిచ్చారు. ఎదురు అడ్డుకోవచ్చుగా అని సమాధానం ఇవ్వడంతో ప్రభుత్వ అధికారుల పనితనానికి అర్థం పడుతుంది.పంచాయితీ సిబ్బందిని పంపిస్తానని చెప్పి ప్రజల సమస్యకు సమాధానం ఇవ్వకపోవడం వెనుక అంతర్యం తెలవకపోతుంది. ఎల్లారెడ్డిపేట ప్రత్యేక అధికారి ఎంపీడీవో సత్యంకు ప్రజాపక్షం ప్రతినిధి మాట్లాడగా ప్రభుత్వ నిబంధనలు ఎవరు అతిక్రమించి, ఇతరులకు ఆటంకపరిచినా ఊరుకునేది లేదని తప్పకుండా చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. అదేపనిగ అధికారులు చేపట్టకపోతే మేం కూడా రోడ్డువరకు సీసీ పోసుకొంటామని అనడం కొసమెరుపుగా మారింది.

## శారద, నరేందర్‌రెడ్డిలకు పదవులు

### జిల్లా కాంగ్రెస్ శ్రేణుల హర్షం





ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాకు చెందిన ఇరువురు కాంగ్రెస్ సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవులు వరించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలానికి చెందిన నేరెళ్ల శారదకు తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రామడుగు మండలం వెదిరె గ్రామానికి చెందిన నేరెళ్ల శారద 2001 ఎన్నికల్లో రామడుగు జడ్పిటిసిగా గెలిచారు. పార్టీలో కింది స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కీలక పదవుల్లో పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కరీంనగర్ రీజియన్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మొదటి అధ్యక్షురాలిగా పనిచేశారు. మరొకరు కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా(శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్‌గా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా కష్టకాలంలో పనిచేసి గుర్తింపు పొందారు. ఇటీవల అసెంబ్లీ టికెట్‌ను ఆశించారు. కీలకమైన భాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరెళ్ల శారద ఎన్నిక పట్ల హర్షం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేరెళ్ల శారద గౌడ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం జడ్పిటిసిగా పనిచేసి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పలు సేవలు అందించిన నేరెళ్ల శారద సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించి కాంగ్రెస్ పార్టీకి సేవలందించిందని, ఆమె సేవలను గుర్తించిన అధిష్టానం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ఇవ్వడం సంతోషదాయకమన్నారు. మచ్చలేని నాయకురాలు కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఒకే పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. వారికి పదవి ఇవ్వడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఆమె మహిళా లోకానికి అండగా నిలబడతారని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించాలి

ప్రజాపక్షం/చిగురుమామిడి : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించాలని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని ఎంపిపి కొత్త వినీత రెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం హైస్కూల్ 14 వ వార్షికోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ ప్రాంతంలో విశాలమైన స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విస్డం హైస్కూల్‌ను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. కమిట్‌మెంట్‌తో నడిచే పాఠశాలలు, కమర్షియల్‌గా నడిచే పాఠశాలలు ఉన్నాయని, విస్డం హైస్కూల్ యాజమాన్యం కమిట్మెంట్‌తో నడిచే స్కూల్‌గా పేరొందిందని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. ఎస్సై బండి రాజేష్, స్కూల్ కరెస్పాండెంట్ సంధ్య సంపత్, స్కూల్ ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్, ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, ట్రస్మా గౌరవాధ్యక్షుడు శేఖర్‌రావు, ట్రస్మా అధ్యక్షుడు సంజీవరెడ్డి, సమ్మయ్య, బద్దిపడగ మల్లికార్జున్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల సమ్మయ్య తదితరులున్నారు.



## రాజన్నను దర్శించుకున్న జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలే



ప్రజాపక్షం/వేములవాడ: జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలే వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు లడ్డు ప్రసాదం అందజేసినారు. ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి రూ.5 వేలు విరాళం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న శివగాయత్రి ఆనాథ ఆశ్రమానికి పట్టణంలోని ప్రభుత్వ ఫోర్ట్ హైస్కూల్‌లో చదువుతున్న ఉర్దూ మీడియం 8వ తరగతి విద్యార్థులు రూ.5 వేలు విరాళం ఇచ్చినట్లు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశంలో భాగంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ సమీరోద్దీన్ తోపాటు గా, విద్యార్థులు ఆశ్రమాన్ని సందర్శించి రూ.5వేలు అందజేసి, వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ చిన్న వయస్సు లోనే సేవాభావం ఉండటం హర్షనీయమని విద్యార్థులను ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అస్మా కౌసర్, ఖాసియా ఫాతిమాలతో పాటు 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో 55వ పేదింటి యువతికి వివాహం



ప్రజాపక్షం/మెట్‌పల్లి: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని కోర్టు వాడలో నివసిస్తున్న లావణ్య తండ్రి మద్దినేని నర్సవ వెంకటేష్ నిరుపేద కుటుంబానికి ఎఫ్‌డబ్ల్యుసిటి సమాచారం తెలుపగా ట్రస్టు వారు వెళ్లి వివరాలు తెలుసుకొని పెండ్లికి కావలసిన పుస్తె మట్టెలు, పెండ్లి కూతురికి పట్టుచీర, 150 మందికి సరిపడా భోజనం సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్, గణేష్, రాంప్రసాద్, నరేష్, మణిదీప్, మనోజ్, శివ, రాహుల్ పాల్గొన్నారు

## పరీక్షల్లో ఒత్తిడిని జయించాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్రంలో పదవ తరగతి బోర్డు పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దని, పరీక్షలే జీవితం కాదన్నారు. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలి.. పిల్లలు ఒత్తిడిని జయించడానికి పెద్దలు ముఖ్యంగా తల్లిదండ్రుల సహకారం చాలా ఉండాలన్నారు. గెలుపు, ఓటములు రెండింటినీ సమానంగా స్వీకరించే స్ఫూర్తిని పిల్లల్లో నింపాల్సిన బాధ్యత తప్పకుండా పెద్దలదేనన్నారు. పిల్లలు విఫలమైనప్పుడు తల్లిదండ్రులు చిన్నారు వెన్ను తట్టి ప్రోత్సహించాలన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/పెగడపల్లి : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన వద్మాపురం భాస్కర్(35) అనే వ్యక్తి అప్పుల బాధతో కుటుంబ పోషణ భారంగా మారడం వల్ల జీవితంపై విరక్తి చెంది తన ఇంటి పక్కన గల బాత్రూంలో ఇనుప పైపుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పెగడపల్లి ఎస్ఐ రామకృష్ణ ఆదివారం తెలిపారు. మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.